కర్నూలు | నంద్యాల
వార్త
12 జూలై, 2024 శుక్రవారం పేజీలు 4

తక్కువ ధరలకే కందిపప్పు, బియ్యం పంపిణికి శ్రీకారం : జాయింట్ కలెక్టరు

కర్నూలు, జూలై 11, ప్రభాతవార్తః
జిల్లాలో సరసమైన ధరలలో నాణ్యమైన కందిపప్పు, బియ్యన్ని ప్రత్యేక కౌంటర్ల దా ్వరా గురువారం నుండి విక్రయించడం జరుగుతుందని జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. గురువారంస్థానిక సి క్యాంపు సెంటర్ నందు రైతు బజార్‌లో సరసమైన ధరలలో నాణ్యమైన సరుకుల ప్రతే ్యక కౌంటర్‌ను జేసి నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. జేసీ మాట్లాడుతూ ప్రభుత్వ అదేషానుసారం జిల్లాలోని రైతు బజార సిక్యాంపు సెంటర్, రైతు బజార్ వెంకటరమణ కాలనీ, రైతు బజార్ అధోని, మండి మార్కెట్ కర్నూలు అర్బన్, మోర్ మార్కెట్ కర్నూలు, డిమార్టు కర్నూలు, స్పెన్సర్స్ కర్నూలు, జ్యోతి మాల్ కర్నూలు, రిలయన్స్ కర్నూలు మొత్తం 9 సెంటర్లలో ఈరోజు నుండి విక్రయాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకౌంటర్ దా ్వరా కొనుగోలు చేసే వినియోగదారులు అధార్‌కార్డు, రేషన్‌కార్డు తీసుకురావాలని, ఒక్కొక్కరికి కేజి కందిపప్పు, 5 కేజిల బియ్యం ఇస్తారని జేసి తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.181ల కందిపప్పును, రూ.160లకు, రూ.55.85ల (స్టిమ్డ్ బిపిటి సోనామసూర్ బియ్యం)ను రూ.49లకు, రూ.52.40ల (పచ్చి బిపిటి సోనమసూర్ బియ్యం)ను రూ.48లకు విక్రయించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి సహకరించిన మిల్లర్లకు మండి బజార్ వర్తకులకు, సూపర్ బజార్ల వారికి ప్రభుత్వం తరుపున జేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జేసి తెలిపారు. ఈకార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, డిఎస్ఓ కెవిఎస్ఎం ప్రసాద్, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, కల్లూరు తహాశీల్దార్ మునివేలు, ఏఎస్ఓ రామాంజనేయులు, ఏస్టేట్ అధికారి హరిష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హత్య నిర్ధారణ అయితే.. కఠిన చర్యలు..!

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి

పగిడ్యాల, జూలై 11,ప్రభాతవార్త
వాసంతి హత్య నిర్ధారణ అయితే కఠిన చర్యలు తప్పవనీ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఆదివారం ఆడుకోవడానికి పాత ముచ్చుమర్రి పార్క్‌కు వాసంతి వెళ్లిన ప్రదేశాన్ని, అనంతరం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువ సంఘటనా స్థలం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భగా జిల్లా కలెర్టర్ మాట్లాడుతూ వారు చెప్పిన సమాచారం మేరకు వాసంతి శవం కోసం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బలగాలు ముమ్మరంగా మంగళవారం నుండి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. బుధవారం ఎపి ఎస్‌డి ఆర్‌ఎఫ్ సిబ్బంది జల్లెడపట్టి గాలించారు. పుట్టీల ద్వారా, ఇంజన్‌బోట్ల్‌ద్వారా, గాలించినా వాసంతి అనవాలు లేకపోవడంతో ఎన్‌డి ఆర్ ఎఫ్ సిబ్బంది గురువారం కెమరాల ద్వారా కాలువలో గాలిసు ్తన్నారు. వాసంతిని హత్యచేసినట్లు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో జిల్లా ఎస్పీ అన్నికోణాల నుండి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. విచారణలో నిందితులు ఉన్నారు మరింత చర్యలు చేపట్టి గాలింపు ముమ్మరంగా

చేపట్టడం కొనసాగుతుందన్నారు. అన్ని కోణాల నుండి విచారణ కొనసాగుతుందనీ తప్పుజరిగినట్లునిర్ధారణ అయితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంఘటనను ప్రజలు చూస్తున్నారనీ, ఈ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తప్పవన్నారు. పిల్లలను తల్లిదండ్రులు పెంపకంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలనీవారికి క్రమశిక్షణ నేర్పించాలన్నీరు. ఒకే పాఠశాలలో చదువుతున్న పిల్లలు ఏవిధంగా వ్యవహరించాలో నేర్పించాలన్నారు. వాసంతి కుటుంబానికిఏలాంటి

• వివరాలు 2లో

వానలు పడినా.. ముందుకు సాగని సాగు..!

- సాగుకు సమయముందంటున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు..
- జూన్‌లో ఆశాజనకంగా వర్షాపాతం నమోదు..
- జూలైలో కనికరించని కారుమబ్బులు..
- దుక్కులు దున్ని దిక్కులు చూస్తున్న రైతన్న..
- పత్తి, మిర్చి, ఉల్లి వైపు మొగ్గు చూపుతున్న రైతులు..

"గతేడాది కంటే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం ఆశాజనకంగా సాగింది.. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కర్నూలు జిల్లాలో మంచి వర్షాలు పడ్డాయి..అయినా పంటల సాగు ఆశించినంత ముందుకు సాగలేదు..సాగుకు ఇంకా సమయం ఉందని వ్యవసాయ శ్త్రాసవేత్తలు సూచిస్తున్నారు.. జూన్ నెల మొదటి రెండు వారాల్లో గణనీయంగా వర్షపాతం నమోదయింది.. మూడో వారం నుంచిపూర్తిగా వానలు పడకుండా కారుమబ్బులు కమ్ముకుంటున్నాయి..చినుకు నేల రాలకపోవడంతో ఎప్పటిలాగే రైతన్న ఆకాశం వైపుఎదురు చూస్తున్నాడు..ముఖ్యంగా విత్తనం విత్తుకోవడానికి ఇదే సరైన సమయం కావడంతో వర్షం కోసం రైతులు ఎదురుచూసేపరిస్థితులు నెలకొన్నాయి..ఈ సమయంలో ఆశాజనంగా వర్షాలు పడితే సాగు విస్తీర్ణం ఆశించినంత జరిగేందుకు అవకాశంఉంటుంది"..

కోసిగి, జూలై 11, ప్రభాతవార్త
ఖరీఫ్ ప్రారంభంలో అంటే జూన్ నెల మొదటి వారంలో మంచి వర్షాలు పడ్డాయి.. దీంతో జిల్లాలోని 56 మండలాల్లోను భూమి పదును చేసుకున్నారు..అయితే జూన్ మూడో వారం నుంచి పూర్తిగా వానలు పడకుండా కారుమబ్బులు కమ్ముకుని రావడం వర్షం చినుకు నేల రాలకపోవడం జరుగుతోంది.. తిరిగి ఎప్పటిలాగే రైతు ఆకాశం వైపు పదును కోసం ఎదురు చూడాల్సి వస్తోంది..జిల్లాలో జూన్‌లో కురువాల్సిన వర్షాపాతం కంటే 125 అధికంగా వర్షం పడింది.. ఈ వర్షపాతంలో అత్యధికంగా నెల మొదటి రెండు వారాల్లోనే నమోదయింది.. ఈ తరువాత మూడవ వారం నుంచి చినుక జాడలేదు..కానీ జిల్లాలో అక్కడక్కడ వానలుకురుస్తున్నప్పటికి ఆశించనంతగా పడడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.. ముఖ్యంగా విత్తనం విత్తుకోవడానికి ఇదే సరైనసమయం..చినుకు జాడ లేకపోవడంతో నేలలో తేమ లేక రైతులు సరైన సమయంలో విత్తనం విత్తుకునేందుకు ఆకాశం వైపుఎదురు చూసే పరిస్థితులు నెలకున్నాయి.. ఈ సమయంలో ఒక్క పదును అయితే సాగు విస్తీర్ణం ఆశించినంత జరిగేందుకు అవకాశం ఉంటుంది..

సాగు విస్తీర్ణం ఇలా:
వర్షాలు సక్రమంగా కురిసినట్లైయితే జిల్లాలో వేరుశనగ 5లక్షల హెక్టార్లలో 2లక్షలు, మిర్చి లక్ష హెక్టారులలో సాగు చేసేవారు..కానీవర్షాభావ పరిస్థితుల మూలంగా ప్రస్తుతం జిల్లాలో వేరుశనగ కేవలం 70వేలు, పత్తి 50వేలు ఎకరాల్లో మాత్రమే పంటలు సాగయ్యాయని వ్యవసాయ శాఖాధికారుల నివేధిక ద్వారా తెలుస్తోంది..ఇక జొన్న, పెసర, కంది, మొక్కజోన్న, ఆముదం పంటలు కేవలం 10వేల నుండి 20వేల వరకు మాత్రమే సాగుచేసినట్లు తెలుస్తోంది..ఇక జిల్లాలో వర్షపాతం ఈ నెలలో తక్కువశాతమే నమోదు కావడంతో తీవ్రమైన లోటు కనిపించింది..కొందరు రైతులు ట్రాక్టర్లతో దుక్కి దున్ని, సేద్యం చేసి పంటలు సాగు చేయడం కోసం సిద్ధంగా ఉన్నారు..మరి కొందరు పొలాలను అలాగే వదిలేశారు..ఇప్పటికే భూములను చదును చేసుకుని ఉన్న రైతులు రోజుకు ఆ రోజు వర్షం రాకపోదా వ్యవసాయ పనులు ప్రారంభం కాకపోతాయా అనే దానిపై రైతులు దీనంగా ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు..

గుంటుకలు కొడుతున్న రైతాంగం:
వేసిన పత్తి, కంది, శనగ విత్తనాలు మొలిచాయి.. ఏపుగా పెరగడం కోసం రైతాంగం పత్తి చేనులలో గుంటుకలు కొట్టుకుంటున్నారు.కలుపు తీసుకున్నారు.. వారం రోజుల్లో ఒక మంచి వర్షం కురిస్తే పంట చేనుకు మేలు జరుగుతుందని రైతులు భావిస్తున్నారు..ఒకవేళ కనీస వర్షం కూడా కురువక పోతే మొక్కలు ఎండిపోవడానికి అవకాశాలు ఉంటాయని రైతులు చెప్తున్నారు..

సరసమైన ధరలకు నిత్యవసర సరుకులు

న ంద్యాల, జూలై 11,ప్రభాతవార్తప్రతినిధి
నిత్యవసర పరుకుల ధరలు పెరుగుతున్న నేపద్యములో బియ్యము, కందిపప్పు, ధాన్యాలను సరసమైన ధరలకు వినియోదారులకు విక్రస్తున్నామని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి చెప్పారు. గురువారము పద్మావతి నగరులోని రైతు బజారు,టెక్కమార్కెట్ యార్డులోని రైతు బజారుల్లో నంద్యాల జిల్లా హోల్సేల మండి మర్చంట్ అసోషియేషన్ సౌజన్యంతో నాన్యమైన సాచ్రెక్స్ కుంది పప్పు,కర్నూలు సోనా మసూరి బియ్యాన్ని సరసమైఉన ధరలకు విక్రయించే ప్రత్యాక కౌంటర్లుతను జిల్లా కలెక్టరు రాజకుమారి జాయింట్ కలెక్టరు టి.రాహుల్‌కుమారరెడ్డిలు ప్రారంబించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ అదేవాల మేరకు నిత్యవసర వస్తువులు అదికముగా ఉన్న నేపద్యములో రైతు బజారుత్రేక కౌంటర్లను ప్రారంబించి సోనా, మసూరి, బియ్యం, కందిపప్పులను సరసమైన దరలకు అందివ్వాలని నిర్ణయించిందన్నారు. ఈ మేరము దేశవాలీ కందిపప్పుకిలో 160రూపాయలుకు స్టిమ్డ్ సోనామసూరి బియ్యం కిలో 49రూపాయలకు సోనా మసూరి బియ్యం కిలో 48రూపాయలకు ప్రకారము వినియోగదారుకలు విక్రయిస్తున్నామన్నారు. రైతు బజారులోని కౌంటరులో ఉదయం 7గంటల నుండి మద్యహ్నాము12గంట లవరకు సాయంత్రము 4గంటల నుండి 7గంటల వరకు వినియోదారుల సౌకర్యము కొరకు విక్రయిస్తారని చెప్పారు. నంద్యాల పట్టణంలోని రెండు కేంద్రాలతో పాటు అత్మకూరు, డోన్ అళ్లగడ్డ,పట్టణాలోని రైతు బజారులో కూడా ప్రత్యేచక కౌంటర్లు ప్రారంబిస్తున్నట్లు అమె తెలిపారు. ప్రతి కుటుంబానిక ఒక కేజి కందిపప్పు, ఐదు కిలో బియ్యం కొనుగోలు చేసేందుకు అవకాశము కల్పించామన్నారు. జిల్లాఓని వినియోగదారులందరూతమ అదారు కార్డుతో పాటు క్యారీ బ్యాగ్‌తీసుకుని కౌంటర్లలో నిత్యవసర సరుకులు పొందే అవశాన్ని సద్వినియోగముచేసుకోవాలని అమె కోరారు. ఈ కార్యక్రమంలో డియస్ఓ రాముడు, మున్సుపలఖ కమీషనరు నిర ంజన్‌రెడ్డి, అర్డిఓ మల్లికార్జునరెడ్డి,రైస్‌మిల్లు దాల్మిల రిటైలర్లు హోల్సెల్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే

– ప్రజల సౌకర్యార్థమే బస్సు సర్వీసులు

ఆదోనిలీగల్, జూలై11, ప్రభాతవార్త; ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గురువారం నూతన ఎక్‌ప్రెస్ బస్సు సర్వీసను లాంఛనంగా ప్రారంభించారు. మధ్యాహ్నం 3;40 గంటలకు ఆయన బస్సు ప్రారంభోత్సవం చేపట్టి మాట్లాడారు. ప్రయాణణకుల సౌకర్యార్థమే నూతన బస్సులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీ ఆదాయానికి ప్రయాణణకులే ప్రధాన వనరులన్న విషయాన్ని గుర్తు చేశారు. ఏపీ39జెడ్ 0671 నంబర్ గల సర్వీసు బస్సును ప్రారంభించినట్లు చెప్పారు. ప్రజలు ఈ సర్వీసు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదోని జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్ప, ఆర్టీసీ డిపో మేనేజర్ మహ్మద్‌రఫీక్, ట్రాఫిక్ సీఐ రాఘవేంద్ర, ఆర్టీసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కల్లూరు మండలాన్ని అభివృద్ధి చేస్తా - పాణ్యం ఎమ్మెల్యే

- సాదాసీదాగా సాగిన సర్వసభ్య సమావేశం
- భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించని అధికారులు
- సమస్యలను లెవనెత్తిన ప్రజాప్రతినిధులు
- అధికారుల పై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

కర్నూలుకలెక్టరేట్, జూలై 11, ప్రభాతవార్త:
కల్లూరు మండల సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హాజరు కావడం జరిగింది. మండల అధ్యక్షురాలు శారద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కల్లూరు మండల ఎంపిడివో చంద్రశేఖర్‌రెడ్డి మరియు మండల రెవెన్యూ అధికారి మునివేలు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ శాఖల అధికారులు మరియు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి పంచాయతీరాజ్ శాఖ మరియు విద్యుత్‌శాఖ, ఐసీడీఎస్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, రోడ్లు మరియు భవనాల శాఖ, వివిధ శాఖల అధికారులు మండలంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కొందరు అధికారులు సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు కావడంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ ్యక్తం చేశారు. ఎంపిపి శారద మాట్లాడుతూ మండలంలో గత ప్రభుత్వంలో రాని నిధులను ఈ ప్రభుత్వం విడుదల చేయాలని మండల అభివృద్ధికి

సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో కల్లూరు మండలం ఎంతో ప్రాముఖ ్యమైందని ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా సహకరించి మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తానని తెలిపారు. అలాగే రాజకీయ కక్షలతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని పార్టీలకు అతీతంగా ఎటువంటి రాజకీయ కక్షలు లేకుండా కేవలం అభివృద్ధి అనే మంత్రంతోనే మండలాన్ని మరియు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అందుకు అధికారులు ప్రజా సమస్యల పై వెంటనే స్పందించి వాటి పై చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా పారిశుద్ధ్యం, నీటి సరఫరా, విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైద్యశాఖ అధికారులు వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్యానికి సంబంధించిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

గైర్హాజరైన అధికారుల పై ప్రజాప్రతినిధుల ఆగ్రహం :
గత మూడు, నాలుగు సర్వసభ్య సమావేశాలకు విద్యుత్‌శాఖ ఏఈ గైర్హాజరు కావడం పై పెద్దటేకూరు ఎంపిటిసి మునిస్వామి మరియు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సర్వసభ్య సమావేశాలకు విద్యుత్‌శాఖ ఏఈ రాకపోవడం వారి వృత్తికి ఎంత న్యాయం చేస్తున్నారో తెలుసుకోవాలని వీరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి వృత్తి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ, ఇందిరా క్రాంతిపథకం, మండల విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, ఐసీడీఎస్ అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ, రెవెన్యూశాఖ, మత్స్యశాఖ, చిన్న నీటిపా రుదల శాఖ అధికారులు పాల్గొని వారి శాఖలకు సంబంధించిన మండల అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది.

గ్రామీణ ప్రాంత ప్రజలను పట్టిపిడిస్తున్న డెంగ్యూ...!?

: గ్రామీణ ప్రాంతాలలో లోపిస్తున్న పారిశుద్ధ్యం
: వర్షాకాలంలో విష జ్వరాలతో విలవిలాడుతున్న గ్రామ ప్రజలు
: ఆరోగ్యశాఖ, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఎక్కడా..?
: విష జ్వరాల భారీన పడకుండా ప్రజలకు అవగాహన

ఆత్మకూరు జూలై11,ప్రభాతవార్త:
గ్రామీణ ప్రాంతాలలో వర్షాకాలంలో విష జ్వరాలతో వనికిపోతున్న ప్రజలకు మరో జ్వరం పట్టిపీడించడంతో ప్రాణాలకే పెనుముప్పుగా మారిందని చెప్పవచ్చు. ఆత్మకూరు మండల ముష్టపల్లి గ్రామంలో డెంగ్యూ జ్వరం రావడంతో గ్రామస్తులు భయందోళనకు గురవుతున్నట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు లోపించడంతో విష జ్వరాలకు నిలయంగా మారిందని చెప్పవచ్చు. ప్రతి రోజు అడపదడప పడుతున్న వర్షాల దృష్ట్య గ్రామీణ ప్రాంతాలలో డ్రైనేజి కాల్వలు, గుంతలు రోడ్లపై మురుగునీరు ఉండడంతో దోమకాటుకు గురై విష జ్వరాల భారీన పడిన ప్రజానీకం పడుతున్నట్లు సమాచారం. ఆరోగ్య శాఖ, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు కల్పించాల్సి ఉంది. ప్రజలకు విష జ్వరాలు అధికమవడంతో వైద్యా ఆరోగ్య శాఖ ఆధ్వర ంలో రక్తనమునాలు సేకరించి ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించాల్సి ఉంది. అయితే కేవలం ఎవరికో ఒక్కరికి విష జ్వరాలు అధికమవుతే తప్పా మెడికల్ క్యాంపులు నిర్వహించే పరిస్థితి గ్రామీణ ప్రాంతాలలో లేదని చెప్పవచ్చు. ప్రతి రోజు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పించి విష జ్వరాలపై జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పాల్సిన వైద్యులు కొన్ని గ్రామాలకే పరిమితమైయారని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను డెంగ్యూ, విష జ్వరం పట్టిపీడిస్తుందని ప్రజలు భయందోళనకు గురవుతున్నట్లు సమాచారం. ఏదిఏమైన్న ప్పటికి ప్రస్తుతం జరుగుతున్న ఆరోగ్య జాగ్రత్తల స్థితిగతులపై ప్రజలు ఏదైన చిన్న జ్వరం వచ్చిన వెంటనే సంబందిత వైద్యాధికారులను సంప్రదించి ఆరోగ్య జాగ్రత్తలు కాపాడుకోవాలని పలువురు వాపోతున్నారు.

నారా లోకేష్‌ను కలిసిన టిడిపి జిల్లా అధ్యక్షులు

కర్నూలు హాస్పిటల్, జూలై 11, ప్రభాతవార్తః
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌ను జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి, పత్తికొండ శాసన సభ్యులు కెఇ శ్యాంకుమార్, మాజీ ఎంపిపి సుబ్బరాయుడులు గురువారం కలిశారు. ఈసందర్భంగా వారు నారా లోకేష్ దృష్టికి పలు విషయాలు తెలియజేయడం జరిగింది. ప్రధానంగా గత సార్వత్రిక ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే జిల్లాలో పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అనుచరులు, వైఎస్సార్‌సీపీ వారు టిడిపికి చెందిన గిరినాథ్‌చౌదరి (35)ని అత్యంత కిరాతకంగా హత్యచేసి వారి సోదరుడు కళ్యాణ్‌పై హత్యాయత్నంచేసి గాయాలపాలు చేసిన విషయాన్ని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. హత్యగావించబడ్డ గిరినాథ్ చౌదరి ఎం సుబ ్బరాయుడుకు స్వయాన అన్నకుమారుడని వైసీపీ వారు తిరిగి ఏ సమయంలోనైనా దాడులకు పాల్పడే అవకాశం ఉందని వైసీపీ వారి నుండి సుబ్బరాయుడుకు ప్రాణహాని ఉందని ప్రభుత్వం తగిన పోలీస్ రక్షణ కలి ్పంచాలని నారా లోకేష్‌కు వివరించినట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, కెఇ శ్యాంకుమార్‌లు పేర్కొన్నారు. స్పందించిన నారా లోకేష్ మీకుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నిరకాలుగా ఆదుకుంటుందని హత్యారాజకీయాలకు టిడిపి ఏనాడు ప్రొత్సహించదని ఎంతటివారినైనా దోషులకు కఠినంగా శిక్షపడేలా చుస్తామని తెలిపారు.

కొణిదేల పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎమ్మెల్యే

నందికొట్కూరు,జూలై 11,ప్రభాతవార్త: మండల పరిధిలోని కొణిదేల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నియోజకవర్గం ఎమ్మేల్యే గిత్తా జయసూర్య గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు చాలిచాలని ఆహారం అంధిస్తున్నారని, ఇంకా విద్యార్థులు తినాల్సి ఉండగా సాంబర్, పప్పు లేకపోవడం, రుచి నాణ్యత లేకపోవడం, రుచి అంతంత మాత్రమే ఇదేనా మీరు ప్రతి రోజు పెట్టేది అని ప్రశ్నించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అందులో అధ్యాపకులు రాసిన వివరాలను బట్టి వంట ఏజెన్సీ నిర్వాహాకులను వెంటనే మార్చాలని ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్రుడుని ఆదేశించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కొరకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని మీరు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎమ్మేల్యే హెచ్చరించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్తానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

హత్య నిర్ధారణ అయితే కఠిన చర్యలు..!

(మొదటి పేజీ తరువాయి) :
అన్నివిదాల సహకారాలు అందిస్తామన్నారు.అవతలి వారికి సంబంధించి సంఘాలువస్తున్నాయనీ వారిని కట్టడి చేయాలనీ లేకుంటే మేము కూడా ఇక్కడే కూర్చుంటామనీ జిల్లా కలెక్టర్ దృష్టికి వాసంతి బందువులు తెచ్చారు. అలాంటి వేమి జరగనివ్వమనీ కఠినంగా చర్యలు తీసుకుంటామనీ జిల్లా కలెక్టర్ రాజకుమారి వాసంతి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ ్ పి రఘువీర్‌రెడ్డి, డిఎస్పీ శ్రీనివాసరావు, ఆత్మకూరు ఆర్‌డిఓ దాసు, నందికొట్కూరు రూరల్, టౌన్ సిఐలు, ముచ్చుమర్రి, జూపాడుబంగ్లా, బ్రహ్మణకొటూ ్రరు, పాములపాడు ఎస్ఐలు, ఎస్ఐలు, పోలీసు బృందాలు పాల్గొన్నారు.

వాసంతి మృతికి కారకులైన వారిని చట్టప్రకారం శిక్షించాలి – ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి
వాసంతి మృతికి కారకులైన వారిని చట్టప్రకారం శిక్షించాలనీ ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఎంపి స్వగ్రామమైన ముచ్చుమర్రి గ్రామంలో ఈలాంటి సంఘటన జరగంపట్ల ఎంపి విచారం వ్యక్తం చేస్తున్నారు. ఐదు సంవత్సరాలనుండి గ్రామంలో విచ్చల విడిగా కొంతమంది వ్యవహరి స్తున్నారన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువులో ఎంపి మూడు రోజుల నుండి నిర్విరామంగా పర్యటిస్తు వాసంతి శవం కోసం పోలీసులు బృందాలతో కలిసి పర్యవేక్షిస్తున్నారు. వాసంతి తల్లిదండ్రుల పరిస్థితిని చూసి చలించిపోతున్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి ఎంపి మాట్లాడారు ముచ్చుమర్రి మా స్వగ్రామనీ ఈ లాంటి సంఘటన జరగడం తమను కలిచివేసిందన్నారు. ప్రత్యేక చర్యలు తీసుకుని వాసంతి శవాన్ని వెలికి తీసి మృతికి కారుకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువలో వాసంతి శవంకోసం రంగంలో

దిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం :
బుధవారం ఎపి ఎస్‌డి ఆర్‌ఎఫ్ బృందం ఉదయం నుండి సాయంత్రం వరకు వాసంతి శవం కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఆచూకి దొరకలేదు. అనువనువు జల్లడపట్టి గాలించిన ఫలితంలేకపోయింది. దీంతో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంను రంగంలోకి దించారు. అయినా గాలించినా వాసంతి శవం లభ్యంకాలేదు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వద్దకు వేలాదిగా తరలివస్తున్న జనం :
ఆడుకోవడానికి వెళ్లి దుండగుల చేతిలో అత్యాచారం అపై హత్యకాబడిన సంఘటన రాష్ట్రంలో సంచనంగా మారింది. దీంతో ఈ సంఘటనా స్థలం పరిశీలించేందుకు వివిధప్రాంతాలనుండి వేలాది మంది తరలివస్తున్నారు.
కన్నీరు మున్నీరవుతున్న వాసంతి తల్లిదండ్రులు : వాసంతి తల్లితండ్రులు వాసంతి శవం లభ్యంకాకపోవడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. వాసంతి మృతికి కారకులైన వారిని అదేవిధంగా శిక్షించాలనీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎంపి బైరెడ్డి శబరి, మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డికి తెలిపారు. చిత్రహింసలకు గురిచేసి హత్యచేసి దుండగులను వదిలిపెట్టరాదనీ ఈ లాంటి సంఘటన ఏతల్లిదండ్రులకు రాకుండదనీ వాసంతి తల్లిదండ్రులు మద్దిలేటి, సుజాత, వారి బందువులు వచ్చిన ప్రతి అధికారులకు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

మిషన్ శక్తి కోసం గర్భవతులకు అవగాహన సదస్సు

నందికొట్కూరు,జూలై 11,ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన మిషన్ శక్తి కోసం 100 రోజుల కార్యక్రమంలో భాగంగా అయిదవ వారం గురువారం పట్టణంలోని 14వ అంగన్వాడీ కేంద్రంలో మెటర్నటీ బెనిఫిట్ వీక్ పై గర్భవతులకు అంగన్వాడీ సూపర్‌వైజర్లు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా సూపర్‌వైజర్లు మాట్లాడుతు గర్భవతులని తెలిసిన వెంటనే అంగన్వాడీ కేంద్రాలలో నమోదు చేయించుకోవడం, కేంద్రంలో ఇచ్చే పోషక ఆహారం గురించి, మాతృవందన యోజన పథకం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలు జూన్ 21 నుండి అక్టోబర్ 4వ తేదీ వరకు కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, కె.వి.రమణమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం.లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ న్యాయసంహిత చట్టంలో 106(1)(2) సెక్షన్లను రద్దు చేయాలి

బేతంచెర్ల, జూలై 11, ప్రభాతవార్త: రవాణ రంగంలో పనిచేసే డ్రైవర్ల జీవితాలతో చెలగాటమాడే భారత న్యాయసంహిత చట్టం సెక్షన్ 106(1)(2)లను రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజాఫర్ అహమ్మద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మోటర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం వై.ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముజాఫర్ అహమ్మద్, సీఐటీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏసురత్నం, నాగరాజు, బేతంచెర్ల యూనియన్ కార్యదర్శి వై.బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేసిన దాఖలాలులేవన్నారు. డ్రైవర్ల సంక్షేమానికి బోర్డును ఏర్పాటు చేయాలన్న ఆలోచనే లేదన్నారు. కేరళ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ బోర్డును ప్రతి రాష్ట్రం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైవర్లు స్టీరింగ్ పట్టుకుంటే జైలుకు వెళ్లాల్సిందే అనే విధంగా ఉన్న భారత సంహిత చట్టం 106(1)(2) చట్టం చేయడం దుర్మార్గమైందన్నారు. కుటుంబాన్ని పోషించుకోవడం కోసం అహర్నిశలు డ్రైవర్లు పనిచేస్తుంటే ప్రభుత్వాలు ఏమాత్రం సహాయం చేయకుండా ఇలా జైలు పాలు చేసేందుకు చట్టాలు చేయడం దుర్మార్గమని వారన్నారు. గతంలో రైతుల పోరాటం ఏ విధంగా ఉధృతికి దారితీసిందో ఆ స్ఫూర్తితోనే పోరాటాలు కొనసాగించి డ్రైవర్లకు ఉరితాడుగా మారనున్న ఈ చట్టం రద్దు చేసేంతవరకు పోరాడుతామన్నారు. రైతులు దేశానికి వెన్నుముకని ఏ విధంగా అంటామో ఖాజానలో ట్రాన్స్‌పోర్ట్ రంగం ప్రభుత్వానిక వెన్నుముక లాంటిదని ఇలాంటి రంగాన్ని నిర్వీర్యం చేస్తే ప్రభుత్వం పాలన కొనసాగించడం కష్టమవుతుందని హెచ్చరించారు. డ్రైవర్లంతా ఆందోళనకు పూనుకుంటే ప్రజలు ఇబ్బందులకు గురవుతారనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మరోమారు పునరాలోచించుకోవాలని హెచ్చరిస్తున్నమన్నారు. లేనియెడల రాబోయే కాలంలో ఆల్ ఇండియా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ తీసుకునే ప్రతి నిర్ణయంలో ప్రతి డ్రైవర్ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, డోన్ యూనియన్ నాయకులు శివరాం, వివిధ మండలాల డ్రైవర్లు పాల్గొనడం జరిగింది.

పని చేయని 435 ఈవియంలను బెంగుళురుకు తరలింపు

నంద్యాల, జూలై 11,ప్రభాతవార్తప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల కోసం వచ్చిన ఈవియంలలో పని చేయని ఎలక్రటనిక ఓటింగ మిషనలను బెంగుళూరుకు తరలిస్తున్నామని జిల్లా కలెక్టరు జి.రాజాకుమారి చెప్పారు. గురువారము టెక్కె మార్కెట్‌యాడు లో భద్రపరచిన ఈవీయంలగోడైన్‌ను రాజకీయల పార్టిల ప్రతినిదుల సమక్షంలో పని చేయని ఈవీయంలను పరివీలించారు.జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమారరెడ్డి డిఆర్ఓ పద్మజ,అరిడ్జఓ మల్లికాఉర్జనరెడ్డి రాజకీయల పార్టిల ప్రతినిదులైన కాంగ్రెస్ బిపేపి, సిపియంపమక్షంలో వాటిని తరలించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో బాగంగా బెంగుళురు బెల కంపెనీ నుండి వచ్చిన ఈవీయంలలో పని చేయని వాటిన తిరగి బెంగుళురు తరలిస్తునట్లు అమె చెప్పారు. సాంకేతిక లోప కారణాంగా పని చేయని ఈవీయంలు రిజర్వులో ఉన్న ఈవీయంలు ట్రైనింగ్ లో డిఫెఓక్టువచ్చిన మాక్ పోల డిపెక్టులు వచ్చిన ఈవీయంలే కమీషనింగ్లఓ డిపెక్టువచ్చిన ఈవీయంలు ఫస్టులెవల్చఎక్‌లో పనిచేయని బ్యాలెట యూనిట్లు కంట్రోల్ యూనిట్లు వివిప్యాట్‌లు మొత్తం 435ఈవీయంలను గుర్తించామయని వీటిన్నింటిని స్కాన్ చేసి ఈ నెల 22న బెల కంపెనీ బెంగుళురుకు తరలిస్తున్నట్లు అమె తెలిపారు.

వాల్మీకి బిడ్డ పై లైంగిక దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కొలిమిగుండ్ల, జూలై 11, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలో గురువారం నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలోని వాల్మీకి బిడ్డ వాసంతి అనే మైనర్ బాలిక పై లైంగిక దాడి చేసి హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని కొలిమిగుండ్ల వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి అధ్యక్షులు ఉలువల నరసింహులు డిమాండ్ చేశారు. అనంతరం తేరు వద్ద నుండి పోలీస్‌స్టేషన్ వరకు వాల్మీకులందరూ ర్యాలీగా బయలుదేరి వాల్మీకి బిడ్డ మైనర్ బాలిక అయిన వాసంతి పై లైంగిక దాడి చేసిన వారిని శిక్షించాలనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ గోపాల్ మరియు వాల్మీకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధిలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

: పన్ను వసూలు చేయడంలో నిర్లక్ష్యం తగదు
: గ్రామ సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శిలకు సమావేశం
: గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వనరులపై ప్రణాళిక సిద్ధం

ఆత్మకూరు జూలై11,ప్రభాతవార్త: గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శిలు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకోక తప్పదని మండల అభివృద్ధి అధికారి శివప్రసాద్‌వర్మ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామ సర్పంచ్‌లకు పంచాయతీ కార్యదర్శిలకు వైద్యాధికారులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామీ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంకుండా అన్ని విదాలుగా పారిశుద్ధ్య పనులు చేపించే విదంగా మనమే గ్రామ పంచాయతీకి ఆదాయ వనరులు సమకూర్చుకోవాలని గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఇంటి పన్ను, కుళాయి పన్ను వసూలు చేసి ఆర్థిక వనరులు సమకూర్చుకోవాలని తెలిపారు. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో పెద్ద పెద్ద భవనాలకు పన్ను తక్కువ చెల్లించడం జరుగుతే పంచాయతీ కార్యదర్శిలపై చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేసే బడ్జెట్ సరిపోని పక్షంలో ఈ బడ్జెట్ వినియోగించుకోని ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు సమకూర్చుకోవచ్చని తెలిపారు. వర్షాకాలంలో గ్రామాలలో సర్పంచ్‌ల అభివృద్ధిపై బాధ్యత రహితంగా ముందుకు వెళ్లాలని గుర్తు చేశారు. బ్లీచింగ్ పౌడర్, మంచినీటి ట్యాంకు, డ్రైనేజి కాల్వలు శుభ్రత, రోడ్లపై మురుగు నిల్వకుండా పలు అభివృద్ధి పనులుచేపట్టే విదంగా పంచాయతీ కార్యదర్శిలు గ్రామ సర్పంచ్‌లు ముందుండాలని వివరించారు. 15ఆర్థిక నిధులతో గ్రామాలలో పంచాయతీల అభివృద్ధి కోసం కేటాయించిన బడ్జెట్‌ను ఎప్పటికప్పుడు ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పెండింగ్ బిల్లులు త్వరలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ దీపాలు, మంచినీటి వసతులు, పైప్పులైన్లు, సీసీరోడ్లు, డ్రైనేజి కాల్వలు, పలు అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శిలు ముందుకు వెళ్లాలని వివరించారు. ఈ సమావేశంలో ఇంచార్జీ ఎంపిడిఓ జివి.మోహన్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సురచర్ల, వైద్యాధికారులు పవన్‌కుమార్, గోపాల్‌నాయక్, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శిలు బాలునాయక్, మీనాకుమారి, నిర్మల, ప్రభాకర్, గ్రామ సర్పంచ్‌లు నాగునాయక్, గ్రందివేముల దరగయ్య, రాజారెడ్డి, పుస్తెల వెంకటరమణ, రమణ, మాబు, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ బండెల నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల ఆహార పదార్థాలతో ఆరోగ్యం

బనగానపల్లె, జూలై 11, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణ శివార్లలో గల యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రం సాంకేతిక సహకారంతో యాగంటిపల్లె గ్రామానికి చెందిన లక్ష్మిదేవి, రాజేశ్వరిలు శ్రీసాయి చిరుధాన్యాల ఫుడ్ కోర్టును యాగంటిపల్లె కృషి విజ్ఞాన కే ంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ ధనలక్ష్మి బనగానపల్లెలోని గురెడ్డి కాంప్లెక్స్ నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ ఈ ఫుడ్‌కోర్టు నందు జొన్న, రాగి, కొర్ర, ఆరిక, వరిగ, సజ్జలతో తయారుచేసిన టిఫిన్స్, ఇడ్లీ, దోశ, ఉతప్పం, పొంగలి, పూరి , వడ, భోజన పదార్థాలైన పులిహోర, పెరుగన్నం, రొట్టెలు, సంగటి మరియు రాగి జావా, పకోడి, భజ్జీ, పాయసం వంటి మొదలైన ఆహార పదార్థాలు అందుబాటులోకి తేవడం జరిగిందని ఆమె తెలిపారు. ఎంతో ఆరోగ్యకరమైన ఈ చిరుధాన్యాల ఆహార పదార్థాలను ప్రజలందరూ ఆరోగ్యం మరియు పోషణ కోసం ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు లక్ష్మిప్రియ, బాలరాజు, రమణయ్య, ఐసీడీఎస్ సీడీపీవో, సూపర్‌వైజర్, కేవీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కడుమూరులో ఫాగింగ్...

మిడుతూరు, జూలై11, ప్రభాతవార్త; మండలంలోని కడుమూరు గ్రామంలో దోమల నివారణకై ముందు జాగ్రత్త చర్యలో భాగంగా వీధుల్లో ఫాగింగ్ చేసినట్లు సర్పంచ్ జీవరత్నం, పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్‌లు తెలిపారు. గ్రామంలో ఎలాంటి వ్యాధులు దోమలు వ్యాపించకుండా ప్రతిచోట ప్రతి వీధిలో ఫాగింగ్ చేయించినట్లు వారు తెలిపారు.

పిల్లలపై లైంగిక అకృత్యాల అంశం సమాజంలో పెను సమస్యగా మారింది

కర్నూలు హాస్పిటల్, జూలై 11, ప్రభాతవార్తః పిల్లలపై లైంగిక అకృత్యాల అంశం సమాజంలో పెను సమస్యంగా తయారైందని బీసీ జేఏసి కన్వీనర్లు పేర్కొన్నారు. గురువారం నగరంలోని బిసి భవన్‌లో ఏపీ జేఏసి అధ్వర్యంలో జరిగిన సమావేశంలో చిన్నారి వాల్మీకి వాసంతిపై జరిగిన లైంగిక వేదింపులకు పాల్పడి హత్యచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ కన్వీనర్లు సమావేశంలో దేవపూజ ధనుంజయ్య ఆచారి, బత్తుల లక్ష్మీకాంతయ్య, అయ్యన్న యాదవ్,వాల్మీకి శ్రీనివాసులు నాయుడు, కృష్ణోజీరావు, శ్రీరాములు యాదవ్, రామచంద్రుడులు పాల్గొని నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబాల్లో ధైర్యం, చైతన్యం, అవగాహన పెరగాలి.అందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకురావాలి. బాధిత చిన్నారుల వేదన వెంటనే తీర్చలేని స్థితిలో ఉంది. మన ప్రభుత్వం తక్షణ న్యాయం చేకూర్చలేని స్థితిలో నేర శిక్షా స్మృతి ఉందనేది వాస్తవం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అడ్డుకట్ట వేయాలన్నా న్యాయవ్యవస్థతో, కార్యనిర్వాహక వ్యవస్థలు చేతులు కలపాల్సిందే. లైంగిక వేదింపుల బారిన చిన్నారుల తల్లిదండ్రులు కుటుంబ పరువుపోతుందని మౌనంగా ఉంటున్నారు. ఇలా మౌనం వహిస్తే బాధిత చిన్నారి వర్ణనాతీత వేదన తీరదేలా? చిన్నారికి న్యాయం దక్కేదేలా?ఆ తల్లిదండ్రులు ఫిర్యాదు చేసే స్థాయికి వారిలో ధైర్యం అవగాహన పెంచాలి అంటే మన ప్రభుత్వం చిన్నారులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు ప్రతి సినిమా థియోటర్‌లో 5 నిమిషాలు ప్రదర్శనదా ్వరా లేక ప్రతి గ్రామంలో ప్రదర్శనలు, నాటకాల ద్వారా అవగాహన చైతన్యం చేసేందుకు ప్రభుత్వం కృషిచేయాలన్నారు.

చాబోలులో పశు వైద్యశిబిరం

నంద్యాల టెక్కె, జులై 11, ప్రభాతవార్త: నంద్యాల మండలం చాబోలు గ్రామంలో గురువారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా పశు వైద్యాధికారులు డా.పి.శ్రీనివాసరెడ్డి, డా.బి.మల్లీశ్వరి ఆధ్వర్యంలో చాబోలులో పశు వైద్యశిబిరం, పశుగ్రాస వారోత్సవాలు నిర్వహించారు. వైద్యశిబిరం నందు 68పశువులకు గర్భధారణ పరీక్షలు, 84 దూడలకు నట్టల నివారణ మందు త్రాగించారు. అలాగే పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో నంద్యాల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.ఎస్‌వీ.సుబ్బారెడ్డి పశుగ్రాసాల ప్రాముఖ్యతను వివరించి 75శాతం సబ్సిడీతో కూడిన పశుగ్రాస విత్తనాలను పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సిబ్బంది, పాడిరైతులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటికి ఎంపికైన బాలికల హైస్కూల్ విద్యార్థినీలు

– అభినందించిన వెల్దుర్తి బాలికల హైస్కూల్ హెచ్ఎం,ఉపాధ్యాయులు..
వెల్దుర్తి,జులై11,ప్రభాతవార్త
వెల్దుర్తి బాలికల ఉన్నతపాఠశాలలో 10వతరగతి చదువుకున్న విద్యార్థినీలు జయసుధ,హారికలు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటికి ఎంపిక అయినట్లు ఆ హైస్కూల్ హెచ్ఎం చంద్రవతి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ తమ పాఠశాలలో ఎస్ఎస్‌సి–2024లో బాగా చదువుకొని వి.జయసుధ 583,కె.హారిక 573 మార్కులు సాధించారన్నారు.దీంతో వీరు ట్రిపుల్ ఐటికి ఎంపిక కావడం మంచి తరుణమన్నారు.భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని హెచ్ఎం చంద్రవతి,ఉపాధ్యాయులు విద్యార్థినీలను అభినందించారు.తమ పిల్లలను ఇంతటి స్థాయికి ఎదిగేలా కృషి చేసినందుకు హెచ్ఎం,ఉపాధ్యాయులకు తాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని తల్లితండ్రులు అన్నారు.

రాష్ట్ర మంత్రి నారాలోకేష్‌ను కలిసిన జిల్లా తెదేపానాయకులు సుబ్బరాయుడు

వెల్దుర్తి,జులై11,ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ విద్య,ఐటి శాఖా మంత్రి నారా లోకేష్‌ను విజయవాడలోని ఆయన స్వగృహంలో కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు ప్యాలకుర్తి తిక్కారెడ్డి,పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుతో కలిసి జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నారాలోకేష్ సుబ్బరాయుడుతో మాట్లాడుతూ తెదేపా యువనాయకులు యం.గిరినాథ్ చౌదరి హత్య విషయం గురించి తెలుసుకున్నారు.ఆ కుటుంబానికి తాను అండగా ఉంటామన్నారు.పత్తికొండ నియోజకవర్గంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజల స్థితిగతులను మంత్రి వారిని అడిగి తెలుసుకున్నారు.అభివృద్ధి పనులకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారని సుబ్బరాయుడు అన్నారు.

అపరాల సాగు వైపు రైతులు మొగ్గు చూపాలి

వెల్దుర్తి,జులై11,ప్రభాతవార్త : అపరాల సాగు వైపు రైతులు మొగ్గు చూపాలని పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్ కుమార్ అన్నారు.మండలంలోని గోవర్ధనగిరి గ్రామ రైతు సేవా కేంద్రంలో గురువారం మండల వ్యవసాయాధికారి ఏఓ అక్బర్‌బాష అధ్యక్షతన కృషి విజ్ఞాన కేంద్రం,బనవాసి వారి ఆధ్వర్యంలో కేవికె అధికారులు,పత్తికొండ ఏడిఏతో కలిసి రైతులకు పిఆర్‌జి 176 కంది రకాన్ని అపరాల అభివృద్ధి పథకం కింద ఉచితంగా పంపిణీ చేశారు.ఈ గ్రామంలో అపరాల సాగులో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా వారు తెలిపారు.కందిపంటలో అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులకు తగు సూచనలు,సలహాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బనవాసి కేవికె అధికారులు ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ డాక్టర్.అశోక్‌కుమార్,పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్,డాక్టర్.యం.వి.నిరంజన్‌రెడ్డి,డాక్టర్ శ్రీ చందన,మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష,రైతుసేవా కేంద్రం సిబ్బంది లింగన్న, స్వరూప,మధు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

8ఏళ్ల వాసంతిని హత్యాచారం చేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలి

కర్నూలు విద్య, జూలై 11, ప్రభాతవార్తః
ముచ్చుమర్రి గ్రామానికి చెందిన 8 ఏళ్ళ వాసంతిని హత్యాచారం చేసి చంపేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వాల్మీకి యువసేన రాష్ట్ర అధ్యక్షులు వినోద్ కుమార్ అన్నారు. గురువారం నగరంలోని వాల్మీకి యువసేన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 ఏళ్ళ వాసంతి అనే చిన్నారి పార్కులో అడుకుంటుండగా అదేగ్రామానికి చెందిన ముగ్గురు మైనర్ వ్యక్తులు మాయమాటలు చెప్పి పాపను ఎత్తుకెళ్లి హత్యాచారం చేసి చంపేసి కాలువలో పడేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం, పోలీసులు, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శేష శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి సాయి కుమార్, విద్యార్థి నాయకుడు భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గిరిపుత్రులకు రక్షణ కల్పించండి

–జిల్లా కలెక్టరుకు వినతి

నంద్యాల క్రైం, జూలై 11, ప్రభాతవార్తః అటవీ జంతువులైన చిరుత పులులు, ఎలుగుబంట్ల నుండి గిరిజనులకు రక్షణ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ జిల్లా కలెక్టరును కోరారు. గురువారం జిల్లా కలెక్టరుకు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం జిల్లా కలెక్టరుతో రాజునాయక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా మహానంది మండలంలోని ఎంతో మంది గిరిజనులకు చిరుతపుల్లి దాడిచేయడం గిరిజన మానప్రాణాలను బలితీసుకుంటుందన్నారు. ఈమధ్య కాలంలోనే ఒకేనెలలో చిరుతపులి మహానంది సమీపంలో సంచరించడం జరుగుతుందని అటవీశాఖ అధికారులకు ఎన్నిమార్లు తెలిపినా వారు నిర్లక్ష్యం చేస్తు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఈమధ్యకాలంలనే ఓ గిరిజనుడు చిరుతపులికి బలిఅయ్యారన్నారు. చిరుతపులికి బలి అయిన సంఘటన మరువక ముందే నాగయ్య అనే గిరిజనునిపై చిరుతపులి దాడిచేసిందన్నారు. అటవీశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మండలంలో చిరుతపులి సంచరించడంతో కంటిమీద కునుకులేకుండా గిరిజనులు నివసిస్తున్నారన్నారు. చిరుత ఎప్పుడు వచ్చి దాడిచేస్తాదో అని ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని జీవిస్తునాన్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు స్వామినాయక్, నంద్యాల జిల్లా కార్యదర్శి బాలనాయక్, జనార్ధన్‌నాయక్, కటారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ ఆశయాలు నచ్చి 70 మంది యువకులు జనసేనలో చేరిక

కర్నూలు విద్య, జూలై 11, ప్రభాతవార్తః కర్నూలు మున్సిపాలిటి పరిధిలోని 20వ వార్డుకు చెందిన 70 మంది యువకులు జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి ఆ వార్డు ఇంచార్జీ బోయ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జనసేన పార్టీలో చేరారు. వారికి జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో–ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు స్థానిక బిర్లా కాంపౌండ్ జనసేన పార్టీ కార్యాలయంలో కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తుందని ప్రభుత్వం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేయాల్సిన బాధ్యత ప్రతిఒక్క జనసేన కార్యకర్తపై ఉంటుందన్నారు. ప్రతిఒక్క జనసైనికుడు అందరు కలిసి రానున్న రోజుల్లో జనసేన పార్టీని గ్రామ గ్రామాల్లో తీసుకెళ్లి ప్రజలకు మేమున్నామనో భరోసా కల్పించేదిశగా పనిచేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో వెంకటరమణ, శేఖర్, దస్తగిరి, మౌలాలి,మురళీ, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

కొత్తపల్లి, జూలై 11, ప్రభాతవార్తః మండలంలోని అయా గ్రామాల సచివాలయాల్లో పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది ప్రతిఒక్కరు సమయపాలన పాటించాలని ఎంపీడిఓ జవహర్‌బాబు సూచించారు. ఆయన గురువారం మాట్లా

ఎస్‌సి బాలుర వసతి గృహాన్ని పున:ప్రారంభించాలి

హొళగుంద,జూలై 11,ప్రభాతవార్త : ఎస్‌సి బాలుర వసతి గృహాన్ని పున:ప్రారంభించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మల్లికార్జున,సిఐటియు నాయకులు నాగరాజులు అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ,సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మండల తహశీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమేన హొళగుందలో ప్రభుత్వ భవనంలో ఎస్‌సి బాలుర వసతి గృహాన్ని టిడిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేయడం జరిగిందని కానీ తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం విద్యార్థులు తక్కువగా ఉన్నారనే భావనతో మూసివేయడం జరిగిందన్నారు. గత నాలుగేళ్లుగా విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు మరల హాస్టల్‌ను పున:ప్రారంభించాలని కోరుతున్నారన్నారు. అసలే కరువు ప్రాంతం రైతులు ఎక్కువగా వలసలు వెళ్తుంటారని అలాంటి సమయంలో విద్యార్థులని హాస్టల్‌లో వదిలి వెళ్తారు కానీ హాస్టల్ మూసివేయడంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. మండలంలో ఉన్న బిసి బాలుర వసతి గృహం,ఎస్‌సి హాస్టల్‌ను ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించి అడ్మిషన్లు కూడా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు.

ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి అందరు కలిసికట్టుగా కృషి చేద్దాం..!

:- ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప

ఆలూరు,జూలై 11,ప్రభాతవార్త : ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి అందరు కలిసికట్టుగా కృషి చేద్దామని ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప అన్నారు. గురువారం తెర్నేకల్ వెంకప్ప కర్నూలు జిల్లా ఎంపి పంచలింగాల నాగరాజుని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువా,పూలమాలతో సన్మానించారు. ఆలూరు నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని మెంబర్ ఆఫ్ పార్లమెంట్ లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ సీ 3(ఎంపి ఎల్‌ఎన్‌డిఎస్)కింద దత్తత తీసుకుని మోడ్రన్ గ్రామంగా అభివృద్ధి చేయాలని,ఆదోని,ఆలూరు,చింతకుంట రహదారులను పున:ప్రారంభం చెయ్యాలని,స్కిల్‌డెవపల్‌మెంట్ ద్వారా యువత ఉపాధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపి పంచలింగాల నాగరాజును కోరినట్లు తెర్నేకల్ వెంకప్ప తెలిపారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి కొరకు అందరు కలిసికట్టుగా పనిచేద్దామన్నారు.

మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి

నందికొట్కూరు, జూలై 11,ప్రభాతవార్త: పగిడ్యాల మండలం ముచ్చుమర్రి మజరా గ్రామమైన ఎల్లాల గ్రామానికి చెందిన ఎనిమిది ఏళ్ల చిన్నారి వాసంతిని అత్యాచారం చేసి కిరాతకంగా హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిలా నాయకులు వి.రఘురాంమూర్తి, పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనువాసులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి వాసంతి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలన్నారు. నాలుగు రోజులైన ఇంత వరకు జాడలేదని, పోలీసులు తమదైన శైలిలో అదుపులలోకి తీసుకున్న ముగ్గురు మైనర్ బాలురను విచారించాలని, పోలీసులకు వారు ఇస్తున్న సమాచారం నిజమేనా కాదా అని అన్ని కోణాలలో విచారణ జరపాలని వారు కోరారు. ఇలాంటి సంఘటనలు పురావృతం కాకుండా చిన్నారి మృతికి కారకులైన వారిపై కఠిన నిర్ణయాలు తీసుకొని శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి మహిళా సమైఖ్య జిల్లాల కార్యదర్శి రజితమ్మ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు వినోద్, కిరణ్, మోష, ఐసా నాయకులు రంగస్వామి తదితరలు పాల్గొన్నారు.

సామాజిక శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

ఆదోని,జూలై 11,ప్రభాతవార్త : ఈ నెల 30,31వ తేదీల్లో మండల పరిధిలోని సంతెకూడ్లూరు గ్రామంలో జరిగే జిల్లా సామాజిక చైతన్య శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మునిస్వామి,తిక్కప్పలు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మున్సిపల్ గ్రౌండ్ నందు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి దళితులు ఆర్థిక,సామాజిక, సమానత్వానికి నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారన్నారు. ఎస్‌సి ప్రజాప్రతినిధులకు సైతం ఆ భాద తప్పడం లేదని అందులో భాగంగా సామాజిక శిక్షణ తరగతుల మద్య ఐక్యత,చైతన్య పోరాటాల ద్వారా వాటిని తిప్పి కొట్టగలమని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు ఉన్న సామాజిక ఉద్యమకారులందరిని సమీకరించి ఈ నెల 30,31న సామాజిక శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు యువరాజు,వెంకటేష్, సద్దాం తదితరులున్నారు.

బాలికను అత్యాచారం చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలి

:- పెద్దకడుబూరులో క్యాండిల్ ర్యాలీ

పెద్దకడుబూరు,జూలై 11,ప్రభాతవార్త : నంద్యాల జిల్లాలో అభంశుభం తెలియని ఎనిమిదేళ్ల బాలికను అత్యాచారం చేసి హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని వాల్మీకి సంఘం ఆద్వర్యంలో గురువారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. వాల్మీకి విగ్రహం నుండి ప్రధాన రహదారి వెంబడి ర్యాలీ చేస్తూ హంతకులను శిక్షించాలంటూ నినాదాలు చేశారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండ ఉండాలంటే నింధితులకు ఉరిశిక్ష వేయాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు,టిడిపి నాయకులు బసలదొడ్డి ఈరన్న,దశరథరాముడు,తలారి అంజి,ఎంజి నరసన్న,రామాంజి,ఓబులేషు,చిన్న హనుమన్న,తోక వీరాంజి,ఈరన్న,వెంకటేష్,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లు పరిష్కరించండి

హొళగుంద,జూలై 11,ప్రభాతవార్త : కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు,సీనియర్ నాయకులు వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జూలై 10న కోర్కెల దినోత్సవం సందర్భంగా గురువారం సిఐటియు ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్‌ఐ దినోజ్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం,రాష్ట్రంలో గత ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా పనిచేశాయన్నారు. అంగన్‌వాడీ టీచర్,ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మి,సోలోమీలు మాట్లాడుతూ కార్మిక హక్కులు సాధించడానికి డిమాండ్స్ డే పరిష్కారం చెయ్యాలన్నారు. లేబర్ కోడ్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. అంగన్‌వాడీ,ఆశా,మద్యాహ్న భోజన పథకం,నేషనల్ హెల్త్ మిషన్,సమగ్రశిక్ష,వెలుగు, మెప్మా,ఉపాధి హామీ,నేకో,ఆయుష్,సెంద్రీయ వ్యవసాయం,108,104 తదితర అన్ని పథకాల కార్మికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలన్నారు. వారికి కనీస వేతనం రూ.26వేలు చొప్పున నిర్ణయించి పెన్షన్‌లాంటి సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు,ఆశావర్కర్లు,విఆర్‌ఏలు,గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వాసంతి కుటుంబాన్ని పరమార్శించిన జెడ్పీటిసి పుల్యాల దివ్య

పగిడ్యాల, జూలై 11,ప్రభాతవార్త : పగిడ్యాల మండలం ఎల్లాల గ్రామంలో వాసంతి అనే బాలికపై జరిగిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బాలికపై అత్యాచారం చేసి చంపి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువలో పడేశారు. మంగళవారం నుండి గాలింపు చర్యలు చేపట్టారు. ఈనే పథ్యంలో గురువారం జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.వాసంతి కుటుంబసభ్యులతో మాట్లాడారు వారు కన్నీరుమున్నీరయ్యారు. వాసంతి మృతికి కారకులైన వారిని కఠినంగా క్షిశించాలనీ అన్నారు. అధికారపార్టీ వాసంతి కుటుంబానికి న్యాయం చేసి అన్ని విదాల ఆదుకోవాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి కోరారు. పగిడ్యాల గ్రామ సర్పంచ్ పెరుమాల శేషన్న, పల్లె రామిరెడ్డి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

బాలికను గ్యాంగ్ రేప్ చేసిన దుండుగులను కఠినంగా శిక్షించాలి

ఆదోని,జూలై 11,ప్రభాతవార్త : బాలికను గ్యాంగ్ రేప్ చేసి చంపిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆద్వర్యంలో పట్టణంలోని బాలికల కళాశాల ఆవరణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఆదివారం రోజున నంద్యాల జిల్లా ముచ్చుమర్రి గ్రామంలో 9సం॥ల బాలికను గ్యాంగ్ రేప్ చేసి చంపిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్రం,దేశంలో రోజురోజుకు మహిళలపై దాడులు అధికమయ్యాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం లేదని వాపోయారు. ఇప్పటికైనా చట్టాలను పకడ్బందీగా అమలు చేసి మహిళలు,బాలికలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని,ఆ కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నాగరాజు,శశిధర్,సురేష్,యశ్వంత్,రాజు,ముని పాల్గొన్నారు.

అబ్బో గ్రామ సింహాలు..!

:- గొర్రెల మందలపై దాడులు:- ఇళ్లలో సైతం దూరి పొట్టేళ్లపై దాడులు
:- బెంబేలెత్తుతున్న గ్రామస్తులు

ఆదోని,జూలై 11,ప్రభాతవార్త : సహజంగా గొర్రెల కాపరులు అడవులలో గొర్రెలు కాసే సమయంలో గొర్రెలకు కాపరిగా భద్రతగా ఉండి గొర్రెలను చూసుకుని వాటిని మేపుకొని వచ్చేవారు. అడవుల్లో సింహాలు,పులులు,తోడేళ్లు తదితర జంతువులు గొర్రెల మీద దాడి చేసి గొర్రెలను,మేకలను తినేటివి కాకపోతే ఇక్కడ అడవిలో కాదు గ్రామంలో కూడా గ్రామ సింహాలు(కుక్కలు) ఉన్నాయని భయం. గ్రామంలో గ్రామసింహాల(కుక్కలు) దెబ్బకి గ్రామస్తులు అల్లాడిపోతున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో గత నెలరోజులుగా గ్రామసింహాలు ఇళ్లలోకి చొరబడి పొట్టేళ్లపై దాడులు చేసి పొట్టేళ్లను చంపుకుని తినేవి. ఇది రుచిమెరిగిన కుక్కలు ఏకంగా గొర్రెల దొడ్డిలో చొరపడి మేకలు,గొర్రెలను చంపుకు తింటున్నాయి. వీటి దాడులకు భయపడి గొర్రెల కాపరులు బెంబేలెత్తుతున్నారు. ఇటీవల కాలంలో ఒక కాపరివి ఏకంగా 8దాక గొర్రెలు,మరో కాపరివి 10దాక మేకలు తిన్నట్లు గొర్రెల కాపర్లు చెబుతున్నారు. ఇదే విషయమై పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి తెలియజేసినట్లు సమాచారం. అయితే అధికారులు మాత్రం ఇప్పటివరకు పట్టించుకోలేదని గొర్రెల కాపర్లు నరసింహులు,గ్రామస్తులు వాపోతున్నారు. గొర్రెలపై కుక్కలు దాడి చేయడంతో రూ.వేలల్లో నష్టం వాటిల్లిందని గ్రామస్తులు,గొర్రెల కాపర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ కుక్కలను గ్రామం నుంచి తీసుకెళ్లాలని గ్రామస్తులు,కాపర్లు అధికారులను కోరుతున్నారు.

ప్రతి నెల 5వ తేదీలోపు అద్దె బకాయిలు చెల్లించాలి

పత్తికొండ,జూలై 11,ప్రభాతవార్త : దుకాణదారులు ప్రతి నెల 5వ తేదీలోపు అద్దె బకాయిలు చెల్లించాలని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడల అభివృద్ధి అధికారి బి భూపతిరావు అన్నారు. జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ఆదేశాల మేరకు గురువారం పత్తికొండ క్రీడల వికాస కేంద్రం అథారిటీ ఆద్వర్యంలో ఉన్నటువంటి షాపులను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడల అభివృద్ధి అధికారి బి భూపతిరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత కొన్ని నెలలుగా బకాయిలు పెండింగ్‌లో ఉన్న షాపులకు నోటీసులు ఇప్ంచి త్వరగా కట్టాలని చెప్పారు. కట్టనియడల షాపుకి తాళాలు వేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి నెల అద్దె బకాయిలు 5వ తేదీలోపు కట్టాలని చెప్పడం జరిగిందన్నారు. ఈయన వెంట జిల్లా స్టేడియంలో ఉన్నటువంటి సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ప్రోటోకాల్ ఇప్పుడే గుర్తొచ్చిందా..!

పెద్దకడుబూరు,జూలై 11,ప్రభాతవార్త : మంత్రాలయం వైసిపి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ప్రోటోకాల్ ఇప్పుడే గుర్తొచ్చిందా..గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రోటోకాల్ గుర్తుకు రాలేదా..అని టిడిపి మండల కన్వినర్ బసలదొడ్డి ఈరన్న ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు ప్రోటోకాల్ పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించడం భాదాకరమన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో సర్వసభ్య సమావేశంలోకి నిబంధనలను పక్కనపెట్టి వైసిపి నాయకులు సర్పంచ్‌ల భర్తలు,ఎంపిటిసిల భర్తలు వచ్చేవారని అలాగే ప్రభుత్వ కార్యక్రమాల్లో సైతం పార్టీ నాయకులే పాల్గొనే వారని ఇప్పుడు వాటినే మర్చిపోతే ఎలా అని విమర్శించారు. అధికారులు పిలిచి ఉంటేనే విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమానికి టిడిపి నాయకులు హాజరై ఉంటారని దీనిని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తప్పుపట్టడం సరైనది కాదన్నారు. ఇనసుంచైనా ఎమ్మెల్యే ప్రోటోకాల్ విషయంలో వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్నకడుబూరు దశరథరాముడు,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారిని అత్యాచారం చేసి చంపేసిన నింధితులను కఠినంగా శిక్షించాలి

:- ఏపి వాల్మీకి యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాంపల్లి సూరన్న

తుగ్గలి,జూలై 11,ప్రభాతవార్త : నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన ఏనిమిదేళ్ల చిన్నారిని అత్యాచారం చేసి చంపేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని ఏపి వాల్మీకి యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాంపల్లి సూరన్న అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి చదువుతున్న ఎనిమిదేళ్ల చిన్నారి పార్కులో ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్ వ్యక్తులు మాయమాటలతో అపహరించి ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేశారన్నారు. బాలిక మృతదేహాన్ని కృష్ణానది బ్యాక్ వాటర్‌లో పడేయటం చాలా దారుణమన్నారు. దీంతో ముక్కుపచ్చలారని బాలికపై జరిగిన సంఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అత్యాచారం చేసి చంపి నదిలో పడేసిన నింధితులను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అలాగే బాలిక కుటుంబానికి న్యాయం చేసి అన్నివిధాల రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

కౌలురైతులు కార్డులను వినియోగించుకోవాలి

:-మంత్రాలయం తహశిల్దార్ శ్రీధర్‌మూర్తి

మంత్రాలయం,జూలై 11,ప్రభాతవార్త:మంత్రాలయం మండలంలోని ఆయా గ్రామాల కౌలు రైతులందరూ ప్రభుత్వ గుర్తింపు కార్డులను వినియోగించుకోవాలని తహశిల్దార్ శ్రీధర్‌మూర్తి అన్నారు.గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కౌలురైతులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్ంచి ప్రభుత్వం వారిని ఆదుకోవాలనే సదుద్దేశంతో ఈ గుర్తింపు కార్డులను అ ందిస్తున్నట్లు తెలిపారు.గుర్తింపు కార్డులను పొందడానికి రైతులు ఆయా గ్రామాల విఆర్‌ఓలను సంప్రదించాలన్నారు.గుర్తింపు కార్డులు పొందాలంటే కౌలురైతులు భూ యజమాని పాస్‌బుక్ నకలు,ఆధార్‌కార్డ్ నకలు,కౌలురైతు ఆధార్‌కార్డు నకలు,కౌలురైతు బ్యాంకుఖాతా నకలు,రూ.10 రెవిన్యూ బాండ్ పేపర్‌పై 11 నెలల ఒప్పందపత్రం విఆర్‌ఓకు అందజేయాలన్నారు.ఈ ప్రక్రియ ఈనెల 15వ తారీఖున అనగా సోమవారం నుండి ప్రారంభం అవుతుందన్నారు.కాబట్టి కౌలు రైతులందరూ ప్రభుత వ్ం అందిస్తున్న ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలనిసూచించారు.ఈ గుర్తింపు కార్డులను నమోదు చేసుకోవడానికి అన్ని గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు.

శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో కర్ణాటక ఎంఎల్‌ఏ

మంత్రాలయం,జూలై 11,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక రాష్ట్రం,ముద్దేబిహాల్ ఎంఎల్‌ఏ సిఎస్ నాదగౌడ గురువారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం అధికారులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట శ్రీమఠం సిబ్బంది తదితరులు ఉన్నారు.

కౌలు రైతులు కౌలు కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి:- ఏఓ పవన్ కుమార్

తుగ్గలి,జూలై 11,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలు పొందాలంటే ప్రతి కౌలు రైతులకు కౌలు కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఏఓ పవన్ కుమార్ అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ షర్మిల సమక్షంలో విఆర్‌ఓలకు కౌలురైతు కార్డుపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఓ పవన్ కుమార్ మాట్లాడుతూ కౌలు చేస్తున్న ప్రతిరైతు కౌలు కార్డును విఆర్‌ఓ వద్ద తీసుకోవాలన్నారు. కౌలుకార్డు ఉంటేనే కౌలు రైతుకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలైన అన్నదాత సుఖీభవ,పంటల భీమా,పెట్టుబడి సహాయం,పంట కొనుగోలు,బ్యాంకు రుణం అందుతాయని అన్నారు. దీంతో ప్రతి సచివాలయం నందు కౌలురైతు కార్డు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. తద్వారా కౌలు రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు,విఆర్‌ఓలు నాగేంద్ర,రెహమాన్,వెంకట్రాముడు,కాశీ,రంగస్వామితో పాటు మరింతమంది విఆర్‌ఓలు పాల్గొన్నారు.

మనిషిని తెచ్చి ఇవ్వలేము.. మనోధైర్యాన్ని ఇవ్వగలం

: జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సిఈఓ విజయకుమార్

నందికొట్కూరుటౌన్, జూలై 11, ప్రభాతవార్త : వ్యవసాయమే జీవనాధారంగా జీవించే కుటుంబాల్లో ఏదైనా ప్రమాదం సంభవించి అ కుటుంబ పెద్ద మరణిస్తే, అతనిపైనే అధారపడి జీవించే అ కుటుంబ పరిస్థితి వర్ణనాతీతంగా ఉంటుందని, అలాంటి వారికి పోయిన కుటుంబ పెద్దను అయితే తెచ్చి ఇవ్వలేము కాని, అలాంటి కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చి మనోధైర్యాన్ని ఇవ్వగలమని కర్నూలు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సిఈఓ విజయకుమార్ అన్నారు. పట్టణంలోని కెడిసిసి బ్యాంక్‌లో గురువారం వసంత అనే మహిళకు రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ బ్రాహ్మణకొట్కూరు సొసైటీలో అప్పుదారుడైన శ్రీనివాసులు ట్రైన్ ప్రమాదంలో మృతి చెందాడని, అయితే అతను సొసైటీ సీఈఓ జనతా పాలసీ ఇన్సూరెన్స్ చేయడంతో అతని కుటుంబానికి రూ.2లక్షల ఇన్సూరెన్స్ వచ్చిందన్నారు. తమ బ్యాంకు పరిధిలో రుణాలు తీసుకుని ప్రతి రైతుకు భీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ సౌకర్యం చాలా మంది రైతుల కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎంలు ఉమామహేశ్వరరెడ్డి, సునీల్‌కుమార్, నందికొట్కూరు శాఖ చీఫ్ మేనేజర్ సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల కోసం బోను ఏర్పాటు

మిడుతూరు, జూలై11, ప్రభాతవార్త; మండలంలోని రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం పరిధిలో కుక్కల కోసం అటవీశాఖ అధికారులు బోనులను ఏర్పాటు చేశారు. కేంద్ర పరిధిలో జింకలపై కుక్కల దాడి అధికమవుతుండడంతో అటవీశాఖ అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఇటీవల రోళ్లపాడు చెరువు సమీపంలో ఒక జింకపై కుక్కలు దాడి చేయడంతో అది మృతి చెందింది. దీంతో ఫారెస్ట్ అధికారులు కుక్కలను అదుపు చేయడానికి బోనులను ఉపయోగిస్తున్నారు.

మండలానికి 1027 కౌలు కార్డులు మంజూరు ; ఏఓ

గడివేముల, జూలై11, ప్రభాతవార్త; మండలానికి 1027 కౌలు కార్డులు మంజూరైనట్లు వ్యవసాయ అధికారి(ఏఓ) హేమసుందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం గడివేముల మండలంలోని కరిమద్దెల రైతు సోదరులకు పంటసాగు హక్కు పత్రం (సీసీఆర్‌సీ)పై అవగాహన కల్పించారు. నియమ, నిబంధనలు తెలియజేస్తూ 11 నెలల కాలపరిమితి ఉంటుందని చెప్పారు.. భూ యజమానికి భూమిపై పూర్తి హక్కు, కౌలుదారునికి పండించిన పంటపై హక్కు ఉంటుందన్నారు. భూ యజమాని యొక్క ఆధార్‌కార్డు, వన్‌బీ, కౌలుదారుని ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ బుక్, రెండు ఫోటోలు, కౌలు ఖరారు నామపత్రాన్ని పూర్తి వివరాలతో నింపి భూ యజమాని, కౌలుదారుడు రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి వారి సమక్షంలో సంతకాలు చేసి సీసీఆర్‌సీ పొందాల్సి ఉంటుందన్నారు. సీసీ ఆర్‌సీ వల్ల కనీస మద్దతు ధర లభిస్తుందని, పంటలబీమా పొందడానికి, పంట నష్టపరిహారం, బ్యాంకు నుంచి రుణం పొందడానికి (జాయింట్ లయబులిటీ గ్రూప్ రూపంలో), రైతు సేవా కేంద్రాల నుంచి ఎరువులు పొందవచ్చన్నారు.

ఐరన్ మాత్రల పంపిణీ

బనగానపల్లె, జూలై 11, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఐరన్ మాత్రలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆశా వర్కర్ శారద హాజరై విద్యార్థులకు ఐరన్ మాత్రల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆర్.బాబునాథ్, ఆశా వర్కర్ శారదలు మాట్లాడుతూ ఐరన్ మాత్రలు వేసుకోవడం ద్వారా శరీరంలో అనేక రోగాలను నివారించవచ్చని ముఖ్యంగా శరీరంలో రక్తహీనతను నివారించవచ్చని తెలిపారు. విద్యార్థినిలు ఐరన్ మాత్రలు వేసుకోవడంలో అజాగ్రత్త వహిస్తున్నారని దీని మూలంగా శక్తిహీనంగా అయి చదువు, క్రీడల పట్ల ఆసక్తి చూపడంలేదన్నారు. అందువల్ల క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు వేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బడేసాహెబ్, డాక్టర్ పి.సూర్యనారాయణ, డాక్టర్ కె.రామకృష్ణ, వహీదా తదితరులు పాల్గొన్నారు.

పశుపోషణపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

కొత్తపల్లి, జూలై 11, ప్రభాతవార్తః వర్షాకాలంలో పశుపోషణపై ప్రతే్యక శ్రద్ధ వహించాలని పశుసంవర్ధనశాఖ ఏడి అరుణ, పశువైద్యాధికారి భువనేశ్వరీ పాడి రైతులకు సూచించారు.గురువారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో ప్రతే్యక పశువుల ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా పలు రోగాలపై పశువులకు చికిత్స అందించారు. గర్భకోశవ్యాధులతో బాధపడుతున్న అవులు, బర్రెలకు టీకాలు వేశారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పశులన్నింటికి టీకాలు తప్పనిసరిగా చేసుకోవాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న టీకాలను విధిగా రైతులందరు తమ పశువులకు ఉపయోగించుకోవాలని సూచించారు. పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరంలో పశువులకు ఖ

కుందూపై పచ్చ దళం తృతీయశ్రేణినేతల కన్ను..

నంద్యాల, జూలై 11,ప్రభాతవార్తప్రతినిధి నాడు వారు చేస్తే తప్పు నేడు వీరు చేస్తే ఒప్పునాఅనే సామెతగా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కుందును కొల్ల కొట్టుతున్నారని అరచి గీపెట్టిన పచ్చదళము నేడు కుందూనదిని కొల్ల కోట్టడానాకి ఇరువైపుల నుండి దారులు చేస్తు అడ్డంగా దొరకి పోతున్నారనే వాదనలు వినిపిస్తు న్నాయి. వివరాలోకి వెల్లితే నంద్యాల వద్ద కుందు నదిని కొల్ల గొట్టడానికి పచ్చదళము మార్గం సుగు మనం చేస్తున్నట్లు తెలుస్తోంది. నాడు వైసిపి నాయకులు కుందూ నదిని దోచుకుని కోట్లు గడిస్తు న్నారని దర్నాలు, అరచి గీపెట్టారు కాని నేడు అదే పనిని వారు చేస్తున్నారనే అరోపనులు వినిపిస్తు న్నాయి.పచ్చదలము అదికారానికి నిండా నెల మాత్రమే అదికార పార్టికి అదాయ వనరులగా మారునుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ము ఖ్యంగా ఈ కుందుపైపచ్చదళము తృతీయ శ్రేణి నేత కన్ను వేశారనే అరోపనలు ఉన్నాయి. అక్రమ సంపాదనకు బారీ వ్యూహం పన్నినట్లు సమాచా రము తెలుగు దేశం పార్టికి చెందిన యువనేతలు అందరు ఒక్క తాటిపైకి వచ్చారని తెలుస్తోంది. కు ందులోకి భారీ వాహనాలువెల్లేలా నలుదిక్కుల రహదారులు ఏర్పాట్లు పూర్తి చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి.అందులో బాగంగా కుందులో బారీగా ప్రోక్లెయినర్లు మొహరించి వదందాలాదిగా ట్రాక్టర్లు బారులుతీరాయి. విమర్శలున్నాయి. నంద్యాల టిడిపి అదిష్టానము అనుమతి వీరికి ఉందా?,లేదీ అన్నదానిపై ప్రతిష్టంభన కొనసాగు తోంది.సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసిపి అక్రమార్జనతో కంట తడిపెట్టిన కుందూనది కుం దులో అప్పటి అదికార పార్టి వైసిపిఅక్రమ త్రవ్వకా లపై ఎండ గిట్టిన నేతలు నేడు అదే పని చేస్తు న్నారనే అపవాదులు వినిపిస్తున్నాయి. అదికార యంత్రం దృష్టికి కుందూ పరివాహక రహదారులు వ్యవహారము చేరిందనే సమాచారము. దీనితో అక్రమ తవ్వకాలకు సిద్దంగా ఉన్న ప్రదేశాన్ని రెవెన్యు యంత్రాంగము పరివీలించినట్లు కూడా తెలుస్తోంది.పరిశీలించిన అదికారులు కలెక్టరుకు నివేదికి ఇచ్చినట్లు తెలుసో ్తంది .చూద్దాం ఏమి జరుగుతోందో మరీ?

ప్రజాసేవలోనూ ముందు ఉంటాము

: జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సిఈఓ విజయకుమార్

నందికొట్కూరుటౌన్, జూలై 11, ప్రభాతవార్త : సహకార కేంద్ర బ్యాంక్‌లు రైతులకు బ్యాంకు రుణాలు ఇచ్చి వారి ఆర్థిక స్థితిగతులు మెరుగు పర్చడంతో పాటు ప్రజాసేవలోనూ ముందు ఉంటాయని కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సిఈఓ విజయకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని కెడిసిసి బ్యాంక్ అవరణలో ఏపి పిఎసిఎస్ ఎంప్లాయీస్ అసోసియేన్, ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ అధ్వర్యంలో నందికొట్కూరు, బ్రాహ్మణకొట్కూరు, పగిడ్యాల, 80.బన్నూరు పిఎసిఎస్ ఉద్యోగుల సమక్షంలో నందికొట్కూరు బ్యాంక్ చీఫ్ మేనేజర్ సరోజమ్మ అధ్యక్షతన ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్‌తో పాటు డిజిఎంలు ఉమామహేశ్వరరెడ్డి, సునీల్‌కుమార్, మేనేజర సరోజమ్మలు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో బ్లడ్ బ్యాంక్‌లలో రక్తం నిల్వలు తగ్గిపోవడం వల్ల సరైన సమయంలో రక్తం దొరకక చాలా మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చాలా సందర్భాల్లో ప్రమాద బాధితులకు, వివిధ శస్త్రచికిత్సలు చేయించుకునే వారికి రక్తం అవసరం ఎంతో ఉంటుందని, అయితే బ్లడ్ బ్యాంకుల్లో అవసరమైన మేర రక్తం అందుబాటులో లేకపోతే బాధితులు ఒక్కోసారి ప్రాణాలు కూడా కోల్పోయే పరిస్థితులు నెలకొనవచ్చన్నారు. ఈ నేపథ్యంలో పిఎసిఎస్ ఉద్యోగులు సహృదయంతో రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చి వారితో పాటు 80మంది రక్తదానం చేయడం

అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని బ్యాంకు అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు సబ్ డివిజనల్ కోఅపరేటివ్ అధికారి శ్రీనివాసులు, ఎన్‌సిడిసి రీజనల్ అధికారి సంజీవకుమార్, అత్మకూరు బ్రాంచ్ మేనేజర్ పులిరాజు, ఓల్డ్ టౌన్ బ్రాంచ్ మేనేజర్ విజయసింహారెడ్డి, సూపర్‌వైజర్ చక్రపాణి, సొసైటీ సీఈఓలు ఖాజామొహిద్దీన్, రబ్బాని, అశోక్, చంద్రశేఖర్‌గౌడ్, మల్లికార్జున, డైలీ డిపాజిట్ ఏజెంట్లు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

బోలెరో వాహనం-ఆటో ఢీ - డ్రైవర్ మృతి

నంద్యాల క్రైం, జూలై 11, ప్రభాతవార్తః కర్నూలు కడప జాతీయ రహదారి మార్గమధ్య అయ్యల్లూరు మెట్ట సమీప రోడ్డు ప్రమాదంలో బోలెరో వాహనం ఆటోను డీకొనడంతో ఆటో డ్రైవర్ సీతారాం సింగ్ (53) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా ఆటో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సంఘటన తెలుసుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన ప్రమాదంపై విచారణ చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు వేగవంతం చేశారు. మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ట్రిపుల్ ఐటీ లక్ష్యాన్ని సాధించిన విద్యార్థులు

మిడుతూరు, జూలై11, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మోడల్ పాఠశాలకు చెందిన శ్రావణిశ్రీ 591, దూదేకుల సోనీ 582, భరత్ 580, వడ్డే మానస 578, స్థానిక జెడ్పీ పాఠశాలలో చదువుతున్న మహేష్ 575 మార్కులను పదో తరగతిలో సాధించారు. అయితే వీరందరూ ట్రిపుల్ ఐటీలో స్థానం సంపాదించి పాఠశాలలకు గ్రామానికి మంచిపేరు తెచ్చారు. ప్రభుత్వ పాఠశాలలంటే చిన్నచూపు, చులకన చూసేవారికి ఇది ఒక మోడల్ అని ప్రిన్సిపాల్ సలీం, ఉపాధ్యాయులు సాయి తిమ్మయ్యలు అన్నారు.

ఎత్తిపోతల పథకాలను నిరుపయోగంగా ఉంచడం సరికాదు : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరుటౌన్, జూలై 11, ప్రభాతవార్త : కోట్లాది రూపాయల ప్రజాధనంతో ఎంతో వ్యయప్రయాసలకొర్చి నిర్మించిన ఎత్తిపోతల పథకాలను నిరుపయోగంగా ఉంచడం సరికాదని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం నందికొట్కూరు మండలంలోని నాగటూరు ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గిత్తా జయసూర్య మాట్లాడుతూ రైతాంగాన్ని అదుకునేందుకు నిర్మించిన నాగటూరు ఎత్తిపోతల పథకాన్ని గత పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మోటర్లతో పాటు ఎంతో ఉపయుక్తంగా ఉండే సామాగ్రి తుప్పు పట్టడం బాధాకరమన్నారు. గత పాలకులు ఎక్కడ ఏ స్టేజీ మీద అవకాశం దొరికినా రైతాంగం కోసం చాలా చేశామని ఊకదంపుడు ఉపన్యాసాలు చేశారేగానీ, రైతులకు ఎంతో అందుబాటులో ఉండే ఈ పథకం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. రైతాంగానికి సాగునీరు అందించేందుకు అవకాశం ఉన్నా కూడా నిర్వహణాలోపంతో ఈ పథకాన్ని నిర్వీర్యం చేశారన్నారు. ఏ కారణాల చేత ఈ పథకం నీరుగారిపోయిందో తెలుసుకుని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నాగటూరు ఎత్తిపోతల పథకం నుంచి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు పలుచాని మహేశ్వరరెడ్డి, మల్లికార్జునరెడ్డి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా బట్టీలు ధ్వంసం

కర్నూలు రూరల్,జూలై 11,ప్రభాతవార్త : జిల్లా అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్,సిఐ రాజేంద్రప్రసాద్‌ల ఆదేశాల మేరకు నాటుసారా బట్టీలు ధ్వంసం చేసినట్లు సెబ్ ఎస్ఐలు మారుతి ప్రసాద్ యాదవ్,రెహనా బేగంలు గురువారం తెలిపారు. మండల పరిధిలోని పసుపుల గ్రామంలో తమ సిబ్బందితో సోదాలు నిర్వహించి 1000లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు.అక్రమ మద్యం పట్టివేత :- మండల పరిధిలోని ఈ తాండ్రపాడు గ్రామంలో సోదాలు నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఒకరి వద్ద 25క్వార్టర్ సీసాలు,మరొకరి దగ్గర 15క్వార్టర్ సీసాలు దొరకగా పట్టుబడిన అక్రమ మద్యం బాటిళ్లను సీజ్ చేసి పట్టుబడిన వారిని స్టేషన్‌కి తరలించారు.

అసంపూర్తిగా మిగిలిపోయిన ఆలూరు రోడ్డును పూర్తి చేయాలి

:- కర్నూలు ఎంపి పంచలింగాల నాగరాజును కలిసిన మొలగవల్లి తెదేపా నాయకులు

ఆలూరు,జూలై 11,ప్రభాతవార్త : మండల పరిధిలోని మొలగవల్లి గ్రామం నుండి హోసూరుకు వెళ్లే రహదారి అసంపూర్తిగా మిగిలిపోయిన తారురోడ్డును పూర్తి చేయాలని కర్నూలు ఎంపి పంచలింగాల నాగరాజును మొలగవల్లి తెదేపా నాయకులు రామ్‌నాథ్‌యాదవ్,మండల కన్వినర్ అశోక్ యాదవ్‌లు కోరారు. గురువారం కర్నూలులో ఎంపి పంచలింగాల నాగరాజును కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర ప్రజల మదిలో సిఎం చంద్రబాబు చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. మొలగవల్లి నుండి నేమకల్ రోడ్డును పూర్తి చేయాలని వారు కోరారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని కొత్త నీటి ట్యాంకులను మంజూరు చేయాలని వారు ఎంపిని కోరారు. అలాగే మొలగవల్లి గ్రామానికి రావాలని ఎంపి నాగరాజును వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు అంజినేయ,భూపాల్, మాజీ సర్పంచ్ రంగస్వామి,తెదేపా నాయకులు యంకన్న,శీనప్ప, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

ఎట్టకేలకు చెరువుపల్లెలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

– నీటి సమస్యను పరిష్కరించినందుకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి కృతజ్ఞతలు

– నీటి సమస్య పరిష్కారం కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న చెరువుపల్లె గ్రామ ప్రజలు

బనగానపల్లెరూరల్, జూలై 11, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని చెరువుపల్లె గ్రామంలో ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న నీటి సమస్య ఎట్టకేలకు పూర్తిస్థాయిలో పరిష్కారం కావడంతో గ్రామ ప్రజలు రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి ఆయన సతీమణి, రా ష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్ల నుంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ సమస్యను బీసీ ఇందిరారెడ్డి దృష్టికి తీసుకుపోగా పూర్తిస్థాయిలో పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే గత కొన్ని రోజుల క్రితం చెరువుపల్లె గ్రామంలో బీసీ ఇందిరారెడ్డి పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా బీసీ ఇందిరారెడ్డికి గ్రామానికి చెందిన మహిళలు, ప్రజలు తమ గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని ఆమె దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యను బీసీ ఇందిరారెడ్డి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకునిపోవడంతో వెంటనే మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి రూ.7లక్షల డీఎంఎఫ్ నిధుల ద్వారా మంజూరు చేయించి వెంటనే పైప్‌లైన్ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ మేరకు గ్రామ ప్రజలు మాట్లాడుతూ తమ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుంచి నీటి సమస్య ఉందని ఈ విషయమై గత కొన్ని రోజుల క్రితం బీసీ ఇందిరారెడ్డి తమ గ్రామానికి వచ్చినప్పుడు తెలియజేయడం జరిగిందని దీంతో వెంటనే స ్పందించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ మా గ్రామంలో పూర్తిగా నీటి సమస్య లేకుండా చేసేందుకు పలు కాలనీల్లో పైప్‌లైన్ పనులు ప్రారంభించడం జరిగిందని మా గ్రామానికి నీటి సమస్య పరిష్కరించినందుకు మా గ్రామం తరుపున, ప్రజల తరుపున మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు.

దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలు

శ్రీశైలంప్రాజెక్టు,జూలై11,ప్రభా తవార్త : లోక కల్యాణం కోస ం శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకోని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు నిర్వహించబడ్డాయి.ప్రతి గురువారం దేవస్థానం(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పజ కార్యక్రమం నిరి ఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు,ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయులు వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేసారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

శ్రీశైల మల్లన్న దర్శించుకున్న ఏమ్మెల్య్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి

శ్రీశైలంప్రాజెక్టు,జూలై11,ప్రభా తవార్త : అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్ర ంను గురువారంనాడు రాజమండ్రి ఏమ్మెల్య్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి సతిసమేతంగా శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ప్రజాసంబందాల అధికారి టి.శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో అధికారులు శ్రీస్వామివారి శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి ; ట్రాఫిక్ సీఐ

ఆదోనిలీగల్, జూలై11, ప్రభా తవార్త; హైకోర్టు ఉత్తర్వుల మేరకు ద్విచక్ర వాహనదా రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి భవిష్యత్‌కు భరోసా కల్పిద్దామని ట్రాఫిక్ సీఐ మంజునాథ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్, ప్రధాన రహదారుల్లో హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ఇంటి నుంచి బయలుదేరే ముందు వాహనదారులు తమ కుటుంబ సభ్యులను గుర్తు చేసుకోవాలన్నారు. హెల్మెట్ వాడితే ప్రమాదం జరిగిన సమయంలో తలకు గాయాలు గాకుండా కాపాడుతుందన్నారు. హెల్మెట్ వల్ల కలిగే ఉపయోగాలను వాహనదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు లక్ష్మన్న, సత్యనారాయణ, హెడ్‌కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

కన్నతల్లినే రోకలి కరత్రో కొట్టి చంపిన కొడుకు

నంద్యాల, జూలై 11,ప్రభాతవార్తప్రతినిధి : మతిస్థిమితము లేక ఏకంగా కన్న తల్లినే రోకలి కర్రతో కొట్టి చంపిన వైనము వడ్డుగండ్లలో గురువారము చోటు చేసుకుంది.వివరాలోకి వెల్లితే పాణ్యం మండలంలోని వడుదగండ్ల గ్రామంలో అంగజాలం మహేష్ గత కొంత కాలంగా మతిస్తితిమితము లేక తాగుడుకు బానిసగా మారాడు ఈ పరంపరలో కన్నతల్లి లక్షుమ్మ(58)ని రోకలి కర్రతో తలపై బాదడబముతో తీవ్ర రక్త స్రావమై అక్కడిక్కడే మృతి చెందినది. విషయం తెలుసుకున్న పాన్‌యం సిఐ నల్లయ్య యస్ఐ అశోక్ సంఘటన స్థలానికి చేరుకుని దర్యాస్తు చేస్తున్నారు. మృతురాలు భర్త గోపాల్ ఇచ్చిన పిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకునిమృతదేమాన్ని పంచనామా నిమిత్తం అసుపత్రలికి తరలించారు.

పోలీసు స్టేషన్ వద్ద ధర్నా చేసిన వాసంతి కుటుంబ సభ్యులు

నందికొట్కూరు,జూలై 11,ప్రభాతవార్త; మత కుమార్తె వాసంతి అదృశ్యమై అయిదు రోజులైన ఇంత వరకు ఆచూకి లభించలేదని నిరసిస్తూ చిన్నారి తల్లిదండ్రులు, వాల్మీకి సంఘం వారు పట్టణంలోని పోలీసు స్టేషన్ వద కె.జి.రోడ్డుపై కూర్చోని గురువారం నిరసన తెలిపారు. దీంతో ట్రాఫిక్ స్పంధించి పోయింది. వాసంతి తండ్రి మాట్లాడుతు అయిదు రోజులుగా కంటికి మీద నిద్రలేకుండా మా కూతురు ఆచూకి కోసం ఎదురు చూస్తున్నామని, ఇందుకు సంభంధించిన అసలు దోషులు ఎవరని తేల్చలేదని మాకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని వారు తెలిపారు. ఇంతలో అడిషినల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్ వచ్చి వీలైనంత త్వరలో కేసును చేధిస్తామని వాసంతి కోసం గాలింపు చేపట్టామని దోషులను వదిలి పెట్టేది లేదని ఆయన తెలిపారు. దీంతో వారు శాంతించి దర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐలు జి.ప్రకాష్‌కుమార్, విజయబాస్కర్, ఎస్సైలు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలకు కేటాయించిన స్థలాన్ని అక్రమార్కుల నుంచి విడిపించాలి

బేతంచెర్ల, జూలై 11, ప్రభాతవార్త: మండల పరిధిలోని బుగ్గానిపల్లె రెవెన్యూ విలేజ్ పరిధిలో గల 547-1ఏ3 సర్వే నంబర్ నందు పాలిటెక్నిక్ కళాశాల బిల్డింగ్ కోసం కేటాయించిన 3.28ఎకరాల భూమిని అక్రమార్కుల నుండి విడిపించాలని బేతంచెర్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్పెషల్ డ్యూటీ అధికారి ఎం.రాజేష్ గురువారం అధికారులను కోరినట్లు తెలిపారు. వివరాల మేరకు 2023-2024 విద్యా సంవత్సరం నందు నాలుగు డిప్లమో కోర్సులకు సంబంధించి బేతంచెర్ల పరిధిలోని గోరుమానుకొండ వద్ద ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం 547-1ఏ3 నందు 3.28 ఎకరాలు, 550-1ఏ,1డి నందు 0.80 ఎకరాలు మొత్తం 4.08 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి ప్రభుత్వ అనుమతుల ధృవపత్రాలు జారీ చేయడం జరిగిందన్నారు. అప్పటి నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి ఈ స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే ఈరోజు 547-1ఏ3 నందు సంబంధిత స్థలాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించగా అందులో అక్రమార్కులు చొరబడినట్లు గుర్తించడం జరిగిందన్నారు. దీని పై జిల్లా కలెక్టర్, తహసీల్దార్‌తోపాటు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. వెంటనే సంబంధిత స్థలాన్ని తిరిగి పాలిటెక్నికల్ కళాశాలకు దక్కేలా చూడడంతోపాటు సంబంధిత వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు ఆయన తెలిపారు.

మొహర్రం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి - సీఐ గోపినాథ్‌రెడ్డి

కొలిమిగుండ్ల, జూలై 11, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మొహర్రం వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొలిమిగుండ్ల సీఐ గోపినాథ్‌రెడ్డి గురువారం తెలియజేశారు. గ్రామీణ ప్రజలు కుల, మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని తద్వారా సుఖమైన జీవితం సాధ్యమవుతుం దన్నారు. మొహర్రం వేడుకల సందర్భంగా ఎలాంటి వివాదాల జోలికి వెళ్లవద్దని, గొడవలకు పాల్పడితే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీఐ హెచ్చరించారు.

కౌలురైతులు సిసిఆర్‌సి కార్డు కొరకు దరఖాస్తు చేసుకోండి

దేవనకొండ,జూలై 11,ప్రభాతవార్త : కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డు(కౌలు కార్డు) పొందడానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎవరైతే సాగు చేసే రైతులు ఓసి,బిసి,ఎస్‌సి,ఎస్‌టి,మైనార్టీ రైతులు సొంత భూమి లేకుండ ఉండి వేరే వారి భూములలో సాగు చేస్తుంటారో వారందరు కూడా సిసిఆర్‌సి కార్డుకు అర్హులన్నారు. ప్రస్తుతం విఆర్‌ఓ లాగిన్‌లో సిసిఆర్‌సి కార్డు పొందడానికి కౌలు చేసే ప్రతి రైతుకు అవకాశం ఇచ్చారన్నారు. దరఖాస్తు చేసుకునే వారు భూ యజమాని పట్టాదారు పాస్‌పుస్తకం,ఆధార్ కార్డు జిరాక్స్,కౌలుదారు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్,రూ.10ల అగ్రిమెంట్ బాండ్ పేపర్ మీద 11నెలలకు ఒప్పందం రాసుకుని మీ గ్రామ విఆర్‌ఓ లేదా విఏఏలకు ఈ డాక్యుమెంట్స్ ఇచ్చినట్లయితే మంంజూరు చేస్తారన్నారు. ఈ సిసిఆర్‌సి కార్డు ఇచ్చేది మీ గ్రామ విఆర్‌ఓ మాత్రమేనని,మీకు సిసిఆర్‌సి కార్డు వచ్చిన తర్వాత మీ గ్రామ రైతు సేవ కేంద్రంలో ఉన్నటువంటి గ్రామ వ్యవసాయ సహాయకులకు ఒక కాపీ అందించాలన్నారు. ఈ అవకాశాన్ని కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.